# మెరుగైన వైద్యసేవలందించడమే సర్కారు లక్ష్యం

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ

**బేగంబజార్, ఏప్రిల్ 25 :** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారీ అన్నారు. నాంపల్లిలోని ఎంఎన్‌జే క్యాన్సర్ వైద్యశాలలో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. హెల్ప్‌డెస్క్ ద్వారా రోగులు వైద్య సేవలపై సమాచారం తెలుసుకోవచ్చ న్నారు. దేశంలో సంభవిస్తున్న మరణాల్లో క్యాన్సర్‌కు సంబంధించినవి రెండో స్థానంలో ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ జయలత మాట్లాడుతూ హెల్ప్‌డెస్క్ ఆస్పత్రికి వచ్చే ఇన్, ఔట్ పేషంట్లకు సమయానికి వైద్య సేవలు అందిం చేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఏటా పది లక్షల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, అందులో ఏడు లక్షల వరకు రోగులు చనిపోతున్నారని వివరించారు. 60 శాతానికి పైగా కేసులు క్యాన్సర్ ముదిరాక వస్తున్నాయని చెప్పారు.




ఎంఎన్‌జేలో క్యాన్సర్ హెల్ప్‌డెస్క్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న రాజేశ్వర్ తివారీ

అంతకుముందు రాజేశ్వర్ తివారీ జయలత, ఆర్ఎంఓ శ్రీని వాస్‌తో కలిసి క్యాన్సర్ ఆస్పత్రి అన్ని విభాగాలతోపాటు జన రల్ వార్డు, సిటీ స్కాన్, ఎంఆర్ఐ విభాగాలను పరిశీలించారు. అంతేకాకుండా క్యాన్సర్ రోగులకు అందుతున్న వైద్య సేవలపై డైరెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, అధ్యక్షుడు ముస్తబా హసన్ ఆస్కారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.